# Eenadu

## తెలంగాణ గిరిజన గురుకులాల్లో

# 516 పోస్టుల భర్తీ

- టీఎస్‌పీఎస్సీ ద్వారా నియామకాలు
- ప్రభుత్వ ఉత్తర్వులు

**ఈనాడు, హైదరాబాద్:** తెలంగాణలోని గిరిజన గురుకుల విద్యా సంస్థల్లో 516 బోధన, బోధనేతర సిబ్బంది పోస్టులను రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ద్వారా భర్తీకి అనుమతిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

**వివరాలు అందించండి:** 16 ప్రిన్సిపాల్, 350 ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు (టీజీటీ), 50 వ్యాయామ ఉపాధ్యాయులు, 18 ఆర్ట్స్, 32 సంగీత ఉపాధ్యాయుల, 50 స్టాఫ్ నర్సుల పోస్టులు ఈ జాబితాలో ఉన్నాయి. ప్రత్యక్ష నియామకాల ద్వారా లోకల్ కేడర్, రోస్టర్ నిబంధనల మేరకు, అర్హులతో ఈ పోస్టులను భర్తీచేయాలని టీఎస్‌పీఎస్సీని ప్రభుత్వం ఆదేశించింది. గిరిజన సంక్షేమ శాఖ వెంటనే ఆర్థిక శాఖకు ఖాళీ పోస్టులు, అర్హతలు, ఇతర అంశాల వివరాలను అందించాలని సూచించింది.